PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు    జీవనదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్ రైతు

సంపుటి : 77    సంచిక : 18    5.5.2006    శుక్రవారం    12పేజీలు    విడిప్రతి: రూ.3.00

## డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజిమెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్‌టుగెదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజు వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరెన్నో వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్. ఉత్తమ ★ ★ ★ హోటల్

D.R. UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

# వై.ఎస్. దూకుడుకు కళ్లెం?

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై అధిష్టానం వుద్దేశాలేమిటి? ఆలోచనలేమిటి? ఈ ప్రశ్నలకు ఎవరికీ సమాధానాలు తోచడం లేదు. ముఖ్యమంత్రి మీద ఈగ వాలకుండా చూసుకోవడం అధిష్టానం లక్ష్యమా లేక ముఖ్యమంత్రి మీదకు కందిరీగల దండును తోలి వినోదించడం ఆనందమా అన్నది ప్రశ్న. హైదరాబాద్ ఎమ్మెల్యేలు మర్రి శశిధర్‌రెడ్డి, పి.జనార్ధనరెడ్డిల విషయంలో రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావు చేసిన ప్రకటనలు, ఢిల్లీలో దిగ్విజయ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు పోల్చి చూసుకుంటే మిగిలేది అయోమయం మాత్రమే. అధికారం చేపట్టి రెండేళ్లు గడుస్తున్నా ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి పట్ల ఏ కాంగ్రెస్‌వాది కూడా బహిరంగ అసమ్మతి ప్రకటించలేదు. కాంగ్రెస్ రాజకీయాలలో

> **హైదరాబాద్ ఎమ్మెల్యేలు మర్రి శశిధర్‌రెడ్డి, పి.జనార్ధనరెడ్డిల విషయంలో రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడు కెకె చేసిన ప్రకటనలు, ఢిల్లీలో దిగ్విజయ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు పోల్చి చూసుకొంటే మిగిలేది అయోమయమే.**

ఇదొక విశేషం. ఢిల్లీ పెద్దలు ముఖ్యమంత్రిని మనస్ఫూర్తిగా సమర్థిస్తుండడమే అందుకు ప్రధాన కారణమని చెప్పవచ్చు. నిజానికి వైఎస్ మీద అటు సీనియర్లకు, ఇటు జూనియర్ ఎమ్మెల్యేలకు కూడా చాలా అసంతృప్తులు, ఆగ్రహాలు, అలుకలు వున్నాయి. తన వద్దకు వచ్చే ప్రతి ఎమ్మెల్యే సంతోషంగా, నవ్వుతూ వెళ్లేటట్లు చూసుకోవడంలో రాజశేఖరరెడ్డి ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా, మంత్రివర్గ విస్తరణ, జిల్లా స్థాయిలో వర్గాలు, మంత్రుల వద్ద పనులు జరగడం లేదన్న అసంతృప్తి వంటి వాటి వల్ల చాలా మంది సిఎం పట్ల గుర్రుగా వున్నారు. సీనియర్ల సంగతి చెప్పనే పని లేదు. జైపాల్ రెడ్డి, జి.వెంకటస్వామి, వి.హనుమంతరావు, ఎన్.జనార్ధనరెడ్డి, నాదెండ్ల భాస్కరరావు తదితర సీనియర్లెవరూ వైఎస్ పట్ల సంతోషంగా లేరు. అయితే ఎన్ని అలుకలు, ఎంత ఆగ్రహం వున్నా అంతా మనసులో దాచుకుని కుమిలిపోవడం తప్ప బయటపడి రచ్చకెక్కే వుద్దేశంలో ఎవరూ లేరు. అధిష్టానం నుంచి అనుమతి లేదన్న అభిప్రాయమే అందుకు కారణం. ఒక్క మర్రి శశిధర్‌రెడ్డి, పిజెఆర్‌లు మాత్రమే గత ఆరేడు నెలలుగా ఎంతో కొంత కలకలం సృష్టిస్తున్నారు. ఇందులో పిజెఆర్‌కు, ఢిల్లీతో పెద్దగా సంబంధాలు లేవు. గతంలో రెండుసార్లు రాజశేఖరరెడ్డి ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేయించగలగడమే దానికి సూచన. కానీ మర్రి శశిధర్‌రెడ్డి విషయం వేరు. ఆయనకు సోనియాగాంధీతో నేరుగా సంబంధాలున్నాయి. మర్రి చెన్నారెడ్డి కుమారుడిగా పార్టీ పెద్దలందరిలో ప్రేమాభిమానాలు సంపాదించుకున్నాడు. ఏ ఢిల్లీ నేత కూడా శశిధర్‌రెడ్డి విషయంలో తొందరపడి ఏ

తరువాయి 7వ పేజీలో

## ఉత్తర క్రియలు



కీ॥శే॥ మెట్టు సుబ్బారెడ్డి, పెద్దపుత్తేడు

మాజీ డైరెక్టర్ : నెల్లూరు జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్

మరణం : 26-4-06

### ఆయనలోని దార్శనికత, తిరుగులేని స్ఫూర్తి చెక్కుచెదరని విలువలే ఆయనను ఓ మహోన్నత వ్యక్తిగా తీర్చిదిద్దాయి

ఎందరికో చేయూతగా .. సహాయకారిగా.. సమయోచిత సలహాలనందించి ఎన్నో జీవితాలలో వెలుగు నింపిన మహనీయులు

**కీ॥శే॥ మెట్టు సుబ్బారెడ్డి గారు.**

వారి ప్రేమాభిమానాలు మాకు శాశ్వతంగా దూరమయ్యాయన్న నిజాన్ని జీర్ణించుకోలేకున్నాము.

వారి పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించమని భగవంతుని అశ్రునయనాలతో వేడుకుంటూ....

భార్య : మెట్టు పద్మావతమ్మ

| కుమారులు | - కోడళ్ళు | మనుమలు, మనుమరాళ్ళు |
|---|---|---|
| మెట్టు సదాశివకుమార్ రెడ్డి | - కామాక్షి | శృతి |
| మెట్టు మదన్‌మోహన్ రెడ్డి | - శ్రీవాణి | సుమంత్ కుమార్‌రెడ్డి, సింధూరి |
| మెట్టు అమర్‌నాథ్ రెడ్డి | - రమ | అనూప్, వెంకటవినీత్ |
| కుమార్తె | - అల్లుడు | |
| కోడూరు సీతాలక్ష్మి | - పురంధర్‌రెడ్డి | వరుణ్, వైష్ణవి-శివచరణ్ |

నిలుపు – తేది 5-05-06 రాత్రి

ఉత్తర క్రియలు – తేది 6-05-06 దగదర్తి (మం.)

పెద్దపుత్తేడులో జరుగును. కావున తెలియజేయడమైనది.

Harsha Ads. 98491 88889

# వివేకాకు దెయ్యం పట్టిందా?



నెల్లూరు గాంధీనగర్‌లోని షిర్డిసాయిబాబా మందిరంలో బాబా విగ్రహానికి అలంకరించేందుకు రెండు లక్షల యాభై వేల రూపాయల విలువైన బంగారు కిరీటాన్ని మందిరం ఛైర్మన్ అమరనాథ్‌రెడ్డికి అందిస్తున్న సాయిచేతన ఫైనాన్స్ అధినేత విమాలకొండారెడ్డి

నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి గారిని ఏదో గాలో, ధూళో ఆవహించినట్లు కన్పిస్తున్నది. ఆయన ఏమి మాట్లాడుతున్నాడో, ఎవరిని ఎట్లా తూలనాడుతున్నాడో, ఎందుకు తిడుతున్నాడో, దానిద్వారా ఆయన సాధించదలచిన ప్రయోజనమేమిటో, లక్ష్యమేమిటో ఎవరికీ అర్థం కావడం లేదు. అసలు ఆయనకైనా అర్థం అవుతున్నదా అన్నది సందేహమే. కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసు



లురెడ్డి మీద గత వారం రోజులుగా వివేకానందరెడ్డి ప్రారంభించిన యుద్ధం చూసిన వారెవరికైనా ఈ అనుమానం కల్గుతున్నది.

పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి 70 లక్షల రూపాయలు డబ్బు ఇచ్చి టిక్కెట్ తెచ్చుకున్నాడని; ఆయన ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన గూడూరు మునిసిపాలిటీలో కాంగ్రెస్ ఓడిపోయిందని, ఆయన్ను మనుబోలులో తెలుగుదేశం కార్యకర్తలు తరుముకుంటే కారెక్కి పారిపోయాడని, ఆయన తెలుగుదేశంలో ఎంత పెద్ద నాయకుడో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని అడిగితే తెలుస్తుందని... రకరకాలుగా విమర్శిస్తున్నాడు వివేకానందరెడ్డి. ఈ విమర్శలకు ఇప్పుడు కారణమూ లేదు; సందర్భమూ కాదు. ఇద్దరి మధ్య రాజకీయంగా కానీ, ఇతరత్రా కానీ ఏ పేచీ లేదు. ఒకరికొకరు

**జిల్లా రాజకీయాలలో ఒక వికృత పోకడకు, వికారమైన పద్ధతికి శ్రీకారం చుడుతున్నాడు వివేకా. సిఎం స్థాయిలోని వారెవరైనా ఆయన్ను మందలించి, దారిలో పెట్టకుంటే జిల్లాలో పార్టీ పరువు గంగలో కలిసిపోతుంది.**

ఎదురుపడే సందర్భాలు కూడా లేవు. కోవూరు నియోజక వర్గం సంగం గ్రామంలో, మరేదో సందర్భంలో పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి చేసిన చిన్న అన్యాపదేశ వ్యాఖ్యను ఆధారం చేసుకుని, ఇంత ఆగం సృష్టించాడు వివేకానందరెడ్డి.

పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆనం వివేకానందరెడ్డి ఇద్దరు ఒకే పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు. ఏ పార్టీకైనా ఒక క్రమశిక్షణ వుంటుంది. కాంగ్రెస్ కూడా అందుకు మినహాయింపేమీ కాదు. తమ పార్టీలోని వారి వల్ల తమకు ఇబ్బందులు వస్తుంటే, ముందు చేయవలసిన పని, పార్టీ పెద్దల దృష్టికి దాన్ని తీసుక వెళ్లడం. వారి ద్వారానే దాన్ని పరిష్కరించుకోవడం. వివేకానందరెడ్డి రాజకీయాలలో పసిబాలుడేమీ కాదు. ముప్ఫయ్యేళ్ల సుదీర్ఘ కాలం నుంచి రాజ



కీయాలు నెరపుతున్నాడు. పదిహేనేళ్ల నుంచి ఏదో ఒక పదవిలో నిరంతరాయంగా కొనసాగుతున్నాడు. కాంగ్రెస్ పెద్దల ఇళ్లన్నిటికీ ఆయనకు దారులు తెలుసు. సీనియర్ పార్టీ సభ్యుడిగా మరొకరెవరైనా తప్పు చేస్తే, సరిదిద్దవలసింది పోయి, తానే వెకిలిగా ప్రవర్తించడం ఏమిటి అన్నది ప్రశ్న.

రెండవ సారి ఎమ్మెల్యే అయినప్పటి నుంచీ ఆయన పోకడ అట్లనే వుంది. పిల్లి తగవులు పెట్టుకుంటున్నాడు. తన రాజకీయ ఎదుగుదలకు ఎవరెవరు సహకరించారో, ఎవరెవరు నిచ్చెనల వలె వుపయోగపడ్డారో, వారందరినీ ఎంచుకుని మరీ వేధిస్తున్నాడు; మానసిక వ్యథకు గురి చేస్తున్నాడు. నేదురుమల్లి జనార్ధనరెడ్డి సంగతి ప్రక్కన పెట్టండి; ఇప్పుడు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి కాబట్టి, జిల్లాలో నేదురుమల్లికి తాము వ్యతిరేకులము అనే ముద్ర వేసుకుంటే తప్ప ముఖ్యమంత్రి తమను దగ్గరకు తీయడు అన్న అభిప్రాయం వుంది కాబట్టి, ఆయనపై రాజకీయ సమరం చేయడంలో తప్పు లేదు. అందులో విశ్వాస విధేయతల ప్రస్తావన కూడా లేదు. అటువంటి చాదస్తపు మాటలు పట్టుకుని ఊగులాడితే రాజకీయంగా ఎదగడం చాలా కష్టం. ఏ కారణం లేకుండా నెల్లూరు నగరంలో పత్రికల వారి మీద కక్ష పెంచుకున్నాడు. కార్పొరేషన్ ఎన్నికల నాటి నుంచి వారిని ఆయన పెడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. అధికారంలో వుండేవాడు కావడం, అరాచకవాది కావడంతో ఆయన దాడి నుంచి తమను తాము రక్షించుకోవడం అలివికాని పని అనే భయాందోళనలతో కాలం గడుపుతున్నారు పత్రికా విలేకరులు. ఏ ఒక్కరికి సంబంధించిన సమస్య కాదిది. ఏకమొత్తంగా పత్రికా లోకం మొత్తాన్ని ఏడిపించి రాక్షసానందం పొందుతున్నారాయన. అధికారుల పట్ల కూడా ఆయన పోకడ అదిగానే వుంది. తన మాటకు ఎదురు చెప్తే, పుట్టగతులు వుండవన్న ధోరణిలో బెదరించడం ఆనవాయితీగా మారింది.

మరొక ప్రక్క విలేకరుల సమావేశంలో వెకిలి మాటలు, వికారపు వ్యాఖ్యలు చేయడం ఒక అలవాటుగా మార్చుకున్నారు. గతంలో కూడా వుండేదది. అయితే అప్పట్లో అది వినోద ప్రాయంగా మాత్రమే కన్పించేది. ఇప్పుడు ఆ వ్యాఖ్యలకు గురయ్యే వారి మనసును మెలిపెట్టే దశకు చేరుకున్నది. ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు అటు ఇటు కాని వాడు అని వ్యాఖ్యానించాడు వివేకానందరెడ్డి. అటు ఇటు కాని వారికి ఓటు వేసి ఆత్మకూరు

తొరవ 7వ పేజీలో


# అఖిలాంధ్ర ప్రగతి ప్రదాతకు స్వాగత సుమాంజలి!





జనహృదయ నేత, కోట్లాది ప్రజల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి,
రైతుబాంధవుడు, అపరభగీరథుడు, అనితర సాధ్యుడు
ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు **డా॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు**
**8.5.2006**తేది సోమవారం ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆదర్శ గ్రామం
మాముడూరుకు విచ్చేస్తున్న శుభ సందర్భంగా వారికి
మా హృదయపూర్వక స్వాగతం! సుస్వాగతం!!



డాక్టర్ బి.సుందరరామిరెడ్డి
కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆత్మకూరు



డాక్టర్ బి.రవీంద్రనాథ్‌రెడ్డి
కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆత్మకూరు

## వై.ఎస్.దూకుడు

మొదటి పేజీ తరువాయి

నిర్ణయమూ తీసుకోలేరు. పైపెచ్చు ఆయనకిప్పుడు కేంద్రంలో సహాయ మంత్రి హోదా కూడా వుంది. జాతీయ విపత్తు నివారణ సంస్థలో సభ్యత్వం ద్వారా అది లభించింది. ఆ పదవి ఆయనకు కట్టబెట్టింది సోనియాగాంధీ. రాష్ట్ర ముఖ్యమంత్రితో ఏ మాత్రం సంప్రదింపులు లేకుండా కేంద్రంలో అంత పెద్ద పదవి పొందడంలోనే శశిధర్‌రెడ్డి ఢిల్లీలో తనకున్న పలుకుబడి ఏమిటో నిరూపించుకున్నాడు.

అంతకంటే కీలకమైన విషయం - గత జనవరిలో హైదరాబాద్‌లో జరిగిన ప్లీనరీ సమావేశాలలో సోనియమ్మ, శశిధర్‌రెడ్డి పేరును ప్రత్యేకంగా పేర్కొనడం. నక్సలైట్ల సమస్య నివారణలో శశిధర్‌రెడ్డి నేతృత్వంలోని కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొంటాము అని ప్లీనరీ వేదిక మీద నుంచి ప్రకటించడం ద్వారా ఆయన పట్ల తనకున్న ప్రత్యేక అభిమానాన్ని ప్రదర్శించారామె.

శశిధర్‌రెడ్డికి, ముఖ్యమంత్రికి కూడా మొదట నుంచి ఉప్పులో నిప్పు. తన తండ్రి సిఎంగా వున్నప్పుడు, ఆయన్ను దించడానికి వైఎస్ నడిపిన అసమ్మతి వుద్యమాన్ని తాను జీవితంలో మరచిపోలేనని; అంత ఆగం తాను చేయలేక పోయినా, తనకు చేతనైన స్థాయిలో ఎంతో కొంత అల్లరి చేయకపోతే తన తండ్రికి జరిగిన నష్టాన్ని తాను విస్మరించినట్లు అవుతుందని శశిధర్‌రెడ్డి అభిప్రాయం. అయితే ఆయన చదువులో, సంస్కారంలోనే కాక, రాజనీతిలో కూడా మహా మేధావి. తొందరపడి రచ్చకెక్కే తత్వం కాదు. నిదానంగా, ఒక వ్యూహం ప్రకారం వ్యవహరించే ఓపిక వుంది.

ఈ నేపథ్యంలో శశిధర్‌రెడ్డి ఒక కొత్త రకం అసమ్మతి కార్యక్రమం మొదలు పెట్టారు. నేరుగా ముఖ్యమంత్రి మీద రాజకీయ విమర్శలు చేయకుండా, రాజశేఖరరెడ్డి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించడం ద్వారా ఒత్తిడి పెంచుతూ వస్తున్నాడు. తాను స్వంతంగా ఈ కార్యక్రమం ప్రారంభిస్తే తనను సులభంగా అధిష్టానం ద్వారా అణిచి వేస్తారన్న నిజం గ్రహించిన పిజెఆర్, శశిధర్‌రెడ్డి పక్షం చేరారు. వాస్తవానికి హైదరాబాద్ రాజకీయాలలో వీరిద్దరూ తూర్పు పడమరలు. నిన్న మొన్నటి వరకు ఒకరంటే ఒకరికి ఎంతమాత్రం సరిపడేది కాదు. శత్రువు శత్రువు మిత్రుడు అన్న సూత్రం ఆధారంగా వీరిద్దరూ ఒక్కటైనారిప్పుడు.

వీరు లేవనెత్తిన అంశాలు - గ్రేటర్ హైదరాబాద్ చట్టం, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం పెంపక నిర్ణయం. ఈ రెండింటి వల్ల జంట నగరాలకు తీరని నష్టం జరిగిపోతున్నదని ఆందోళన ప్రారంభించారు. ఇటు హైదరాబాద్‌లోను, అటు ఢిల్లీలో కూడా ఆ సమస్యను పెద్దది చేసి మాట్లాడుతున్నారు. ఈ అల్లరి వైఎస్‌కు చెవిలో జోరీగ వలె చీకాకు పరుస్తున్నది. వారిని అదుపు చేయడానికి ఆయన ఢిల్లీ స్థాయిలోనే ప్రయత్నం ప్రారంభించారు. ఆ ప్రయత్నం ఫలించి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దిగ్విజయ్‌సింగ్, పిసిసి అధ్యక్షుడికి ఒక లేఖ వ్రాశారు. వీరిద్దరు, ఎమ్పీ లగడపాటి రాజగోపాల్‌ల నుంచి వారి కార్యకలాపాల గురించి వివరణ తీసుకోవలసిందిగా కోరారు. ఆ లేఖను కేశవరావు పెద్ద భూతద్దంలో చూపించారు. వీరిపై క్రమశిక్షణ చర్య తీసుకోబోతున్నామన్నట్లు ప్రకటనలు జారీ చేశారు. దానితో రాష్ట్ర కాంగ్రెస్‌లో కలకలం రేగింది. సిఎంతో పెట్టుకుంటే ఎవరికైనా అంతే అనే అభిప్రాయం ప్రచారం అయ్యింది. అది నిన్నటి మాట.

పిసిసి అధ్యక్షుడి మాటల జోరుకు మరొకరెవరైనా అయితే, గాంధీభవన్‌కు వచ్చి పాహిమాం అని సాగిలపడి వుండేవారు. పిసిసి వర్గం ఆశించింది కూడా అదే. కానీ జరిగింది అందుకు విరుద్ధం. శశిధర్‌రెడ్డి, కేశవరావు ప్రకటనలను కానీ, కేశవరావును కానీ లెక్క చేయలేదు. కనీసం ఆయనతో మాట్లాడడానికి కూడా ఆసక్తి చూపలేదు. కేశవరావు తనకు ఫోన్ చేసినా అంటీ ముట్టనట్లు మాట్లాడి పెట్టేశాడు. ఏదైనా ఢిల్లీలోనే తేల్చుకుంటాము అన్నట్లు ప్రతిస్పందించాడు. ఆయన చెప్పినట్లే దిగ్విజయ్‌సింగ్ నుంచి పిలుపు వచ్చింది. వీరిద్దరితో పాటు కేశవరావును కూడా సమన్ చేసింది అధిష్టానం. ఢిల్లీలో రాజశేఖరరెడ్డి గారికున్న పట్టు వల్ల వీరిపై క్రమశిక్షణా చర్యలు తప్పవు అన్న భావం కల్గిస్తూ ప్రకటన చేశాడు కేశవరావు ఢిల్లీ విమానమెక్కే ముందు. కానీ తీరా అక్కడకు వెళ్లిన తర్వాత దిగ్విజయ్‌సింగ్ ఇద్దరు ఎమ్మెల్యేల వాదనను బలపరిచి, కేశవరావు నోరు కట్టి పారేశాడు. ప్రభుత్వం చేసే తప్పుడు నిర్ణయాలు ప్రశ్నించడానికి తమకు పార్టీ ఫోరమ్‌లో అవకాశం ఇవ్వడం లేదని వీరిద్దరు చేసిన ఫిర్యాదును యథాతథంగా స్వీకరించిన దిగ్విజయ్‌సింగ్, తక్షణం పార్టీ, ప్రభుత్వాల మధ్య సమన్వయం కోసం ఏర్పాటు చేసిన కమిటీ సమావేశాలు జరపమని ఆదేశించాడు. ఇంతకాలం దాన్ని ఎందుకు సమావేశ పరచలేదని ప్రశ్నించాడు. ఇద్దరు ఎమ్మెల్యేలపై క్రమశిక్షణ చర్య తీసుకోవలసిన అవసరం లేదని, వారు లక్ష్మణ రేఖ దాటినట్లు తనకు కన్పడడం లేదని తేల్చి చెప్పాడు. అధిష్టానం ప్రతినిధి అసమ్మతి ఎమ్మెల్యేలను సమర్థిస్తూ వాదిస్తూ గొంతు కలపడం చూసిన కేశవరావుకు నోట మాట రాలేదు. మౌనంగా సమావేశం నుంచి వెనుదిరిగి వచ్చేశారాయన. ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం ఢిల్లీ దేవతలు తమను ఆదరించారన్న ఆనందంతో సంబరం చేసుకొంటున్నారు.

ఈ మొత్తం సంఘటనలను పరిశీలించి చూస్తే, అధిష్టానం వుద్దేశాలు ఏమిటి అన్న ప్రశ్న వుదయించకుండా ఎట్లా వుంటుంది? వారి ఆలోచనలలో ఏదో మార్పు రాకుంటే, రాష్ట్రంలో వైఎస్ దూకుడుకు కళ్లెం వేయాలన్న సంకల్పం కల్గకుండా వుండి వుంటే, దిగ్విజయ్‌సింగ్ ఈ నాటకం నడిపి వుండేవాడు కాదు అన్నది పరిశీలకుల అభిప్రాయం. ఆయన ఇచ్చిన ఆ సూచన రాష్ట్ర రాజకీయాలను ఎట్లా ప్రభావితం చేయబోతుంది అన్నది వేచి చూడవలసిందే.

బ్రాహ్మణ వివాహ సంబంధాలకు
సంప్రదించండి
ఫోన్: 0861-5527494
e-mail: svsmarriagelinks@yahoo.com

## వివేకా

2వ పేజీ తరువాయి

ప్రజలు తప్పు చేశారు అని నిందించాడు. సాటి ఎమ్మెల్యే మీద ఇంత అసభ్య వ్యాఖ్య చేయడానికి ఆయనకు సభ్యత అడ్డురాక పోవడం దురదృష్టకరం.

ఆత్మకూరులో లక్ష్మయ్య నాయుడు ఎన్నిక ఏ పరిస్థితులలో జరిగిందో తెలియనివారు లేరు. ఆయన రాజకీయ పోకడలు, వ్యక్తిగత ప్రవర్తన ఎటువంటివైనా, ఆత్మకూరు ప్రజలు ఆయన్ను ప్రజా నాయకుడిగా ఆదరించారు, అభిమానించారు. అవతలి ప్రక్క ఓటుకు వెయ్యి రూపాయలు ఇచ్చినా లెక్క చేయకుండా, లక్ష్మయ్యకు ఓటు వేశారు. ఓటుతో పాటు ఆయనకు నోట్ల సహాయం కూడా చేశారు. రాష్ట్ర చరిత్రలో ప్రజలే చొరవ చూపి ఒక ప్రజా ప్రతినిధి ఎన్నికల ప్రచారం నిర్వహించిన సాదృశ్యం మరొకటి లేదు. స్వతంత్ర సభ్యుడిగా గెలవడం అంటే అటూ ఇటూ కాని వాడు అని అర్థం కాదు. ఏ పార్టీ ప్రమేయం లేకుండా స్వంత శక్తితో ప్రజల మనసులలో విశ్వాసం చూరగొనడం అని భావం. ఆ సూక్ష్మం తెలుసుకోకుండా అసభ్య వ్యాఖ్యలు చేస్తున్నాడంటే, వివేకానందరెడ్డి మానసిక స్థితి సరిగ్గా వుందా అన్న సందేహం కల్గుతున్నది.

పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి డబ్బిచ్చి టిక్కెట్ కొన్నాడు అంటే, తన పార్టీ ఎమ్మెల్యేలు డబ్బుతో టిక్కెట్లు కొన్నారు అని చెప్పడం అన్నమాట. ఆ నింద ఆయన ఎవరిని వుద్దేశించి చేసినా, దాని దుష్ప్రభావం మాత్రం ఆరోజు, ఈ రోజు రాష్ట్రంలో పార్టీ పెద్దరికం చేస్తున్న వారి మీదనే పడుతుంది అన్నది సత్యం. అనాలోచితంగా తాను మాట్లాడే మాటలు తన పార్టీని, దాని నేతలను ఎంతగా బదనాం చేస్తున్నాయో తెలుసుకోలేని అమాయకత్వం వివేకానంద రెడ్డికి ఎప్పటి నుంచి వచ్చింది?

ఏది ఏమైనా జిల్లా రాజకీయాలలో ఒక వికృత పోకడకు, ఒక వికారమైన పద్ధతికి శ్రీకారం చుడుతున్నాడు వివేకానంద రెడ్డి. ముఖ్యమంత్రి స్థాయిలోని వారెవరైనా ఆయన్ను మందలించి, దారిలో పెట్టకుంటే జిల్లాలో పార్టీ పరువు గంగలో కలిసిపోతుంది.




నెల్లూరు సౌత్ రోటరీ క్లబ్ నేతృత్వంలో గండిపాళెంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఇఎన్‌టి స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట రమణారెడ్డి. వేదికపై నేతాజీ పైలెట్ స్కూల్ నిర్వాహకుడు సుబ్బారెడ్డి తదితరులున్నారు.

## నేలకొరిగాడు

5వ పేజీ తరువాయి

నీరింగ్ చేరిన నాయుడు కృష్ణ ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా పోరాడి అందరి దృష్టినీ ఆకర్షించాడు. దివంగత దేశం ఎమ్మెల్యే పరిటాల రవి సలహాతో కృష్ణ నక్సలైట్లకు దగ్గరయ్యారు. తన ఆదర్శం, తండ్రి నడిచే మార్గం నచ్చక ఇంటికి అసలు రాక నక్సలైట్ నాయకునిగా ఎదిగిపోయారు. అల్లూరు ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి సలహాపై ఒకసారి కృష్ణను ఆయన తల్లితండ్రులు అల్లూరుకు తీసుకొచ్చినా నెల రోజుల తర్వాత కృష్ణ చెప్పా పెట్టకుండా తాను నమ్మిన పోరుబాటకు వెళ్లిపోయాడు. అప్పట్నుంచి ఆ కుటుంబం నాయుడు కృష్ణతో సంబంధాలు తెంచుకొంది. సోదరులు, సోదరీమణుల పెళ్లిళ్లకు కృష్ణ హాజరవుతారని పోలీసు నిఘా పెట్టినా అతను రాలేదు. నాయుడు కృష్ణ చనిపోయే వరకు గ్రామ ప్రజలకు అతను నక్సలైట్ వుద్యమంలో కీలక నాయకుడని తెలియదు. టెన్త్ క్లాస్ చదివే సమయంలోనూ కృష్ణ మెత్తగా కనపడేవాడని అతని మిత్రులు 'జమీన్‌రైతు ప్రతినిధి'కి చెప్పారు. కుటుంబ సభ్యులు కృష్ణ శవాన్ని స్వగ్రామానికి తీసుకరాను ఇష్టపడక పోవడంతో కడపలోనే అతని అంత్యక్రియలు జరిగాయి.

ఎడ్యుకేషనల్ సీడీల ఎగ్జిబిషన్
4-5-06 to 8-5-06 వరకు
నెల్లూరు టౌన్‌హాలు -
వర్ధమాన సమాజము నందు
ప్రతిరోజు డ్రా : 5 మందికి ప్రైజులు
8వ తేది డ్రాలో 1 బంపర్ ప్రైజ్
విద్యా దర్శిని - నెల్లూరు

నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్‌లో
కార్డియాలజీ విభాగం ప్రారంభం

నెల్లూరు, ప్రకాశం, రాయలసీమ జిల్లాలలో నిబద్ధతతో కూడిన విశిష్ట వైద్య సేవలకు ప్రఖ్యాతిగాంచి, అన్ని తరగతుల ప్రజానీకానికి అందుబాటులో ఆధునిక వైద్య సేవలు అందిస్తున్న నారాయణ హాస్పిటల్ సేవా పయనంలో మరో కొత్త అధ్యాయం మొదలైంది.

దేశ విదేశాలలో ప్రఖ్యాతిగాంచిన హాస్పిటల్స్ నందు 30 సం॥కుపైగా అనుభవంతో, 10 వేలకు పైగా విజయవంతంగా గుండె శస్త్ర చికిత్సలు చేసిన డా॥ బి.యస్. మూర్తి, M.S., M.Ch., గారు మరియు D.M. Entrance నందు State 1st గా నిలిచి D.M. Final Exams నందు College Best గా నిలిచి, తమిళనాడులోని ప్రఖ్యాతిగాంచిన హాస్పిటల్స్‌లో కార్డియాలజిస్టుగా అపార అనుభవం గడించినటువంటి డా॥ బి. ఫణికృష్ణ, M.D., D.M., గార్ల నేతృత్వంలో గుండె విభాగం ప్రారంభం.



Dr. B.S. Murthy, M.S., M.Ch.,
C.T.V. Surgeon
- Ex. Faculty of International Centre for Cardio vascular and Thorasic Surgeries, Frontier lifeline, Chennai.
- Sri Chitra Thirunal Institute of Medical Technology, Trivendram.
- Benaras Hindu University, Varanasi.
- G.B. Panth Hospital, Delhi.
- Alfatha Univrsity, Libiya.
- Durgabai Desmuk Hospital, Hyderabad.



Dr. B. Phani Krishna, M.D., D.M.
Cardiologist
- Ex. Faculty of Apollo, Chennai.
- Kilpauk Medical College, Chennai.

ప్రముఖ గుండె వ్యాధి నిపుణులైన డా॥ బి.యస్. మూర్తిగారు మరియు డా॥ బి. ఫణికృష్ణ గార్లకు నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ యాజమాన్యం మరియు సిబ్బంది "హృదయ"పూర్వక స్వాగతం



నారాయణ
మెడికల్ కాలేజి హాస్పిటల్
చింతారెడ్డిపాళెం, నెల్లూరు. ☎ 2317963, 64.

